
దొడ్డవరంలో పట్టికను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ వాకా, అప్పారావు నాయకులు


సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న రవీంద్రరెడ్డి, జయరావు, బాలచెన్నయ్య


ఒంగోలులో పథకాలను వివరిస్తున్న డిప్యూటీ మేయర్ వెలనాటి మాధవ రావు

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ఒంగోలు రూరల్: రూరల్‌లోని వలేటివారిపాలెం గ్రామ సచివాలయంలో జరిగిన జగనన్న కావాలి కార్యక్రమానికి సర్పంచ్ నలమోతు ఉషారాణి అధ్యక్షతన వహించగా ముఖ్య అతిథిగా ఎంపీపీ పల్లపోలు మల్లికార్జునరెడ్డి పాల్గొన్నారు. ఎంపీపీ మాట్లాడుతూ రాష్ట్రంలో పేద, బడుగు, బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అమలు చేయడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పథమ ప్రాధాన్యత ఇచ్చారన్నారు. ఇందులో భాగంగానే గృహ వసతి లేని పేదలందరికి కుల, మత, వర్గ బేధాలు లేకుండా ఇళ్ల పట్టాలు ఇచ్చి జగనన్న కాలనీలు ఏర్పాటు చేశారన్నారు. ఈ క్రమంలోనే నాడు–నేడు కార్యక్రమంలో పాఠశాలలు, పిహెచ్‌సీల అభివృద్ధి, జగనన్న ఆసరా, అన్ని రకాల పెన్షన్‌ల పెంపు, ప్రజల ముంగిట పాలన కోసం సచివాలయాల ఏర్పాటు, రైతు భరోసా కేంద్రాల నిర్మాణం, గ్రామానికి ఒక వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈవోఆర్డీ మారెడ్డి రమణమ్మ మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ, వలంటీరు వ్యవస్థ ఏర్పాటు చేసి ప్రజలకు చేరువలో అధికారం తీసుకువచ్చారని చెప్పారు. మాజీ వైస్ ఎంపీపీ రాఘవరావు మాట్లాడుతూ రైతులకు రైతు భరోసా, సబ్సిడీపై ఎరువులు, విత్తనాలు అన్ని వర్గాల్లోని పేదలందరికీ సంక్షేమ పథకాల అమలు ఒక్క వైఎస్సార్ ప్రభుత్వమే చేసిందన్నారు. ఈ సందర్భంగా వలేటివారిపాలెంలో పథకాల అమలు లబ్ధిదారులతో కూడిన ఫ్లెక్సీని ఎంపీపీ ఆవిష్కరించారు.

గుండమాల (కొత్తపట్నం): పేద, బడుగు, బలహీన వర్గాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, వెనుకబడిన వర్గాలకు పథకాలు అమలు చేసి వారు ఆర్థికంగా స్థిర పడటానికి జగనే మళ్లీ సీఎం కావాలని జిల్లా అగ్రికల్చర్ అడ్వైజరీ బోర్డు చైర్మన్, మండల సచివాలయాల కన్వీనర్ ఆళ్ళ రవీంద్రరెడ్డి అన్నారు. గుండమాల సచివాలయంలో ఈవోఆర్డి, ప్రోగ్రామ్ నోడల్ అధికారి ఏ.బాలచెన్నయ్య ఆధ్వర్యంలో సర్పంచ్ కారాని జయరావు అధ్యక్షతన మంగళవారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే సీఎం ఎందుకు కావాలంటే అనే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రవీంద్రరెడ్డి మాట్లాడుతూ జగనన్న పరిపాలనలో ప్రతి సామాజిక వర్గం సంతోషంగా ఉందని, జగనన్న సీఎం వచ్చిన తరువాత ఆర్థికంగా ఎదుగుతున్నారని అందుకు మళ్లీ సీఎం కావాలని కోరుకుంటున్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఎన్నో పథకాలు పెట్టి వారు ఆర్థికంగా ఎదగటానికి ఎంతో కృషి చేశాడని వివరించారు. ఈ సచివాలయం మత్స్యకార పంచాయతీ అని మత్స్యకారులకు 45 సంవత్సరాలకే పింఛన్లు, ఆయిల్ సబ్సిడీ, విరామ సమయంలో రూ.4 వేలు నుండి రూ.10 వేలకు పెంచి ఇవ్వటం, వేటకు వెళ్లి ప్రమాద శావత్తు మరణిస్తే రూ.10 లక్షలు ఇవ్వటం అనే పథకాలు పెట్టినందుకు మరల జగనే సీఎం కావాలన్నారు. గుండమాల సచివాలయం పరిధిలో రూ.19.56 కోట్లతో అభివృద్ధి పథకాలు అమలు చేసి వారి నేరుగా వారి అకౌంట్‌లో జమ చేయటం జరిగిందన్నారు. గత ప్రభుత్వం ఎదైన పథకం కావాలంటే జన్మభూమి కమిటీలు పెట్టి వారికి ఇష్టమొచ్చిన వారికి ఇవ్వటం మనము చూశామన్నారు. నేడు మన ప్రభుత్వంలో నేరుగా సచివాలయంకు వెళ్లి సంక్షేమ పథకాలు తీసుకుంటున్నామని చెప్పారు. కారాని జయరావు, రవీంద్రరెడ్డి, బాలచెన్నయ్య చేతులతో రూ.19.56 కోట్లతో అభివృద్ధి, సంక్షేమ పథకాల బోర్డును రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి ఆవిష్కరించారు. పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వరరెడ్డి, సింగోతు మల్లిఖార్జున్, శ్రీరాములు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

మద్దిపాడు: జగనన్నే మనకు ముఖ్యమంత్రిగా మళ్లీ రావాలని ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి అన్నారు. మంగళవారం దొడ్డవరంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజలకు మేలు చేస్తు మీకుటుంబాల్లో నావలన మేలు జరిగితేనే నాకు ఓటు వేయండంటూ అడిగిన దమ్మున్న ముఖ్యమంత్రి భారతదేశంలో ఎవరైనా ఉన్నారా అంటూ ప్రశ్నించారు. ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలను అందిస్తున్న వలంటీర్లను అభినందించారు. కరోనా సమయంలో వైద్యశాఖ సిబ్బంది శ్రమించి కరోనా వ్యాపించుండా చేయడానికి వలంటీర్లను కలపుకుని పని చేశారన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల పై ఆయన ప్రత్యేకంగా దృష్టి నిలిపారన్నారు. అంతే కాకుండా ప్రతి గ్రామానికి కోట్ల రూపాయల పనులను చేయించిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందని అన్నారు. ఒక్క దొడ్డవరం గ్రామానికే 26,63,22,662 రూపాయలు డీబీటీ నాన్ డీబీటీ పద్ధతిలో వచ్చాయన్నారు. పలువురు వక్తలు మాట్లాడుతూ ప్రజలు మంచి వైపే నిలబడతారని వారికి మంచి చేసిన వారిని అనునిత్యం గుర్తుంచుకుంటారన్నారు. మండవ అప్పారావు, బొమ్మల రామాంజనేయులు, ఎంపీటీసీ పద్మ, ఏసీఎస్ కన్వీనర్ బత్తుల శ్రీనివాసరావు నాగెండ్ల జ్యోతిబా బుమహేష్.మండల అధికారులు పాల్గొన్నారు.

ఒంగోలు సబర్బన్: రాష్ట్రానికి ఎక్కువ కాలం ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఉండాలని ఒంగోలు నగర డిప్యూటీ మేయర్ వెలనాటి మాధవ రావు అన్నారు. స్థానిక 34వ డివిజన్‌లో జగనే ఎందుకు కావాలి కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. సీఎం జగన్ విద్య, వైద్య రంగాల్లో సంచలన మార్పులు తీసుకొచ్చిన అతి చిన్న వయస్సు ముఖ్యమంత్రిగా దేశ చరిత్రలో నిలిచిపోయారన్నారు. బోర్డును వెలనాటి ఆవిష్కరించారు. వైఎస్సార్ సీపీ డివిజన్ అధ్యక్షుడు తోటపల్లి సోమశేఖర్, పుచ్చకాయల గోవర్ధన్ రెడ్డి, మాధవ రెడ్డి, దుగ్గిరెడ్డి ఆంజనేయ రెడ్డి పాల్గొన్నారు.

చీమకుర్తి: సంతనూతలపాడు మండలం గుమ్మలంపాడు సచివాలయం పరిధిలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం వై ఏపీ నీడ్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. రూ.2.83 కోట్ల విలువ కలిగిన అభివృద్ధి పనులు, రూ.13 కోట్ల విలువ కలిగిన సంక్షేమ పథకాల సీఎం జగన్‌మోహన్ రెడ్డి అందించారని తెలిపారు. అనంతరం పార్టీ జెండా, సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరించారు. ఎంపీపీ బి.విజయ, జెడ్పీటీసీ దుంపా రమణమ్మ, సర్పంచ్ షేక్ పాత్సా సాహెబ్, బి.శివరామయ్య, దుంపా యలమందారెడ్డి పాల్గొన్నారు.

చీమకుర్తి: స్థానిక దేవరపాలెంలో ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు మంగళవారం వై ఏపీ నీడ్ జగన్ నిర్వహించారు. దేవరపాలెంలో రూ.20 కోట్ల విలువ కలిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరిగాయని తెలిపారు. గంగిరెడ్డి ఓబుల్‌రెడ్డి, బూచేపల్లి నాగిరెడ్డి, చిన్నపురెడ్డి వెంకటేశ్వరరెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.


సంతనూతలపాడు: గుమ్మలంపాడులో జెండా ఆవిష్కరిస్తున్న దుంపా చెంచిరెడ్డి


చీమకుర్తి: సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎంపీపీ

అందరికీ వైద్య సేవలు


వైద్య సేవలందిస్తున్న డాక్టర్ వాణి, సిబ్బంది

ఒంగోలు రూరల్: ప్రతి ఒక్కరికీ కార్పొరేట్‌స్థాయి వైద్యం అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని కరవది పీహెచ్‌సీ సీనియర్ వైద్యురాలు ఎస్. వాణి అన్నారు. ఫ్యామిలీ హెల్త్ క్లీనిక్ కార్యక్రమంలో భాగంగా కరవదిలో మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఒక వెల్‌నెస్ సెంటర్‌తో పాటు సచివాలయ ఏఎన్ఎంలు, సీహెచ్‌వోల నియామకం చేపట్టారన్నారు. ప్రతి మండలానికి ఒక 108 వాహనంతో పాటు నెలకొకసారి 104 వాహనం ద్వారా ప్రతి గ్రామాన్ని సందర్శించే విధంగా ప్రభుత్వ వైద్య సేవలు అందుతున్నాయని చెప్పారు. హెల్త్ సూపర్‌వైజర్‌లు శ్రీనివాసరావు, మాధవి, ఎంపీఈహెచ్ఈవో కృష్ణారెడ్డి, కరవది పీహెచ్‌సీ సిబ్బంది ఫార్మసిస్ట్ శ్రీధర్, భార్గవ్, మహేష్ పాల్గొన్నారు.

జగనన్న కాలనీలో గృహ ప్రవేశం

ఈతముక్కల (కొత్తపట్నం): ఈతముక్కల వైఎస్సార్ జగనన్న కాలనీల్లో మొట్టమొదటి గృహ ప్రవేశం మంగళవారం జరిపారు. జిల్లా అగ్రికల్చర్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ ఆళ్ళ రవీంద్రరెడ్డి హాజరై రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. కొండా వెంకట సుశీల, రామకృష్ణ దంపతులకు ఇళ్ల పట్టాను రవీంద్రరెడ్డి చేతులో పంపిణీ చేశారు. గృహాన్ని పచ్చ తోరణాలతో అలకంరించి పూజలు చేసి గృహ ప్రవేశం చేశారు. కార్తీక మాసంలో మంచి రోజు కనుక ఇళ్లను ప్రారంభించామన్నారు. లింగారెడ్డి సంజీవరెడ్డి, వెంకటరామిరెడ్డి, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.


పట్టా పంపిణీ చేస్తున్న రవీంద్రరెడ్డి

పూలే ఆశయాలు కొనసాగించాలి

చీమకుర్తి: జ్యోతిరావు పూలే విగ్రహానికి కౌన్సిలర్ పాటిబండ్ల గంగయ్య, పాటిబండ్ల రాజసులోచన ఆధ్వర్యంలో మంగళవారం పూల మాలలు వేసి నివాళులర్పించారు. పేదలకు ఆయన చేసిన సేవలను కొనియాడారు.

పన్ను వసూళ్లు చేయండి

ఒంగోలు సబర్బన్: నగరంలో ఇంటి పన్ను, కుళాయి పన్నులు వసూళ్ళ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఒంగోలు నగర కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావు అధికారులను ఆదేశించారు. మంగళవారం అధికారులతో సమీక్ష నిర్వహించారు. పన్ను వసూళ్లపై దిశా నిర్దేశం చేశారు. అసిస్టెంట్ కమిషనర్ వీరాంజనేయులు, ఏఓలు టి.మధుసూదన్ రావు పాల్గొన్నారు.

వికసిత్ సంకల్ప యాత్ర విజయవంతం చేయాలి


వికసిత్ భారత్ సంకల్ప యాత్ర గురించి వివరిస్తున్న ఎంపీడీవో సుజాత

అల్లూరు (కొత్తపట్నం): ఈ నెల 29న జరగబోయే వికసిత్ భారత్ సంకల్పయాత్ర విజవయంతం చేయాలని ఎంపీడీవో డాక్టర్ పి.సుజాత పిలుపునిచ్చారు. అల్లూరు సచివాలయంలో మంగళవారం వికసిత్ భారత్ సంకల్ప యాత్రపై అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ ఈ నెల 29 నుంచి డిసెంబర్ 6 వరకు యాత్ర, అవగాహన సదస్సులు జరుగుతాయన్నారు. 13 రకాల పథకాల గురించి వివరిస్తామని చెప్పారు. మెడికల్ స్టాల్స్, వ్యవసాయం, ప్రకృతి వ్యవసాయం స్టాల్స్, అంగన్‌వాడీ, ఆయుర్వేద మందుల స్టాల్స్ పెడతారని చెప్పారు. టీబీ సూపర్ వైజర్ చంద్రమౌళి మాట్లాడుతూ క్షయ ఎలా వస్తుంది, ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. ఈవోఆర్డీ ఏ.బాలచెన్నయ్య ఉత్సవ కమిటీ, స్వాగత కమిటీ, కల్చరల్ కమిటీల గురించి వివరించారు. ఆయుర్వేద డాక్టర్ శ్రీలక్ష్మీబాయి, హెచ్‌ఎం సుబ్బారావు, పంచాయతీ కార్యదర్శి ఐవీ రామారావు, హిమబిందు, ఎంఎల్‌హెచ్‌పీలు (సీహెచ్‌వోలు) బత్తల భారతి, త్రినాథ్, వీఆర్వో ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తే దేశాభివృద్ధికి మూలం


స్టడీ మెటీరియల్స్, పేపర్ బండిల్స్ అందజేస్తున్న దృశ్యం

ఒంగోలు రూరల్: విద్యార్థుల భవిష్యత్తే దేశాభివృద్ధికి మూలమని వైఎస్సార్ సీపీ నాయకులు రాయపాటి వినయ్‌కుమార్ అన్నారు. రూరల్‌లోని ముక్తినూతలపాడు జెడ్పీ హైస్కూలు విద్యార్థులకు పాఠశాల తరుపున ముద్రితమైన మెయిన్ షీట్స్ అడిషన్ షీట్స్ బండిల్స్‌ను పాఠశాలకు అందజేశారు. వినయ్ ఎంటర్‌ప్రైజెస్స్ యజమాని రాయపాటి వినయ్‌కుమార్ మాట్లాడుతూ ఏపీ ప్రభుత్వం నిర్వహించే ఎస్ఏ-1 పరీక్షలు కావాల్సిన మెయిన్ షీట్స్, అడిషినల్ షీట్స్ బండిల్స్‌ను పాఠశాల ఉపాధ్యాయులకు అందజేశారు. క్రమశిక్షణతో పాఠశాలకు వచ్చి విద్యాభ్యాసం చేయడం వలన ఉపాధ్యాయులు చెప్పింది చెప్పినట్లు నెమరువేసుకోవడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చన్నారు. టెక్స్‌బుక్స్‌తో పాటు స్టడీ మెటీరియల్ క్రమం తప్పకుండా చదువుకోవాలని సూచించారు. పాఠశాల ఉపాధ్యాయుడు రమణయ్య వినయ్‌ను అభినందించారు.

6న అంబేడ్కరర్ విగ్రహావిష్కరణ

ఒంగోలు టౌన్: ప్రపంచ మేధావి డాక్టర్ అంబేడ్కర్ విగ్రహాన్ని డిసెంబర్ 6న బోడపాడులో ఆవిష్కరించనున్నట్లు విగ్రహావిష్కరణ కమిటీ కన్వీనర్ పి. ఇసాక్ తెలిపారు. మంగళవారం అంబేడ్కర్ భవనంలో కరపత్రాలను ఆవిష్కరించారు. దళిత మహాసభ రాష్ట్ర అధ్యక్షులు సంపత్ కుమార్ చిట్టిమాల అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఇసాక్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ ఎం. విక్టర్ ప్రసాద్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తారని తెలిపారు. జిల్లాలోని దళిత నాయకులు, అంబేడ్కరిస్టులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. జంగ్రాజుపల్లి ఆంజనేయులు, దళిత నాయకులు విజయకుమార్ పాల్గొన్నారు.

పొలంలో డ్రిప్ పైపులు చోరీ

దొనకొండ (కురిచేడు): మండలంలోని భూమనపల్లిలో గ్రామానికి చెందిన విప్పర్ల లక్ష్మీరావు సాగుభూమిలో డ్రిప్ పైపులు సోమవారం రాత్రి చోరీకి గురయ్యాయి. ఈ మేరకు బాధిత రైతు మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. రాగమక్కపల్లి రెవెన్యూ పరిధిలో సర్వే నంబర్ 134-1లో ఆయనకు 10 ఎకరాల సాగుభూమి ఉంది. దానిలో మిరప సాగు చేశాడు. పంట ఎండిపోవటంతో పైపులు తీసి గట్టుపై ఉన్న చెట్టుకింద గుట్టగా వేశాడు. ఆ గుట్టను దొంగలు వాహనంతో వచ్చి చోరీ చేశారు.

అభివృద్ధి-సంక్షేమమే జగనన్న లక్ష్యం

దొనకొండ (కురిచేడు): అభివృద్ధి-సంక్షేమమే లక్ష్యంగా మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి పరిపాలన కొనసాగిస్తున్నారని దర్శి మాజీ శాసనసభ్యుడు డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి పేర్కొన్నారు. కార్తీక పౌర్ణమి, కార్తీక సోమవారం సందర్భంగా మండలంలోని పడమర లక్ష్మీపురంలో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన విద్యుత్ ప్రభపై మాట్లాడారు. నిత్యం పేద,బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతిని ఆకాంక్షిస్తూ వారి ఎదుగుదలకు కృషి చేస్తున్నారన్నారు. మహిళా సాధికారత కోసం అభివృద్ధి-సంక్షేమ పథకాలు వారికి అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డి అన్నారు. అన్ని రకాల సామాజిక వర్గాలతో పాటు ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకం అందేలా పారదర్శక పాలన అందిస్తున్న ఘనత వైఎస్ జగన్‌మోహనరెడ్డిదేనన్నారు. రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందాలంటే జగనన్న ప్రభుత్వం కొనసాగాలని, ఇలాంటి ముఖ్యమంత్రిని ప్రతి ఒక్కరూ ఆదరించి మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని కోరారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.